తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
07 మార్చి 2026
Follow :

# ఆపదలో అభం శుభం తెలియని బిడ్డ

**5వ తరగతి చదువుతున్న విద్యార్థికి రెండు కిడ్నీలు ఫెయిల్**



మెయిన్‌లో..

**చికిత్సకు 35 లక్షలు**

**పానిపూరి అమ్మె కుటుంబానికి పెద్ద కష్టం**

## హెచ్‌సిఏలో అవినీతిపై విచారణ జరపాలి

**భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్‌ఐ)**

**ముషీరాబాద్ (జనంసాక్షి):** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో జరుగుతున్న నిధుల దుర్వినియోగం అవినీతిపై, ప్రభుత్వం విచారణ చేయాలని డీవైఎఫ్‌ఐ హైద్రాబాద్ జిల్లా కార్యదర్శి ఎండీ.జావేద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ బోర్డు అవినీతిలో కూరుకుపోయిందనీ, గతంలో ఉన్నటువంటి బోర్డు అధ్యక్షులు అవినీతి జరిగిందని తెలిసినప్పటికీ ప్రభుత్వం చూసి చూడనట్లు వ్యవహరిస్తుందన్నారు. ఎచ్.సి.ఏ బోర్డు వ్యవహారశైలిని చూసి బి.సి.సి.ఐ హైదరాబాద్ లో ఆడాల్సిన క్రికెట్ మ్యాచ్‌లను వేరే రాష్ట్రంలో ఆడిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఐపిఎల్ టికెట్ల కుంభకోణం, అడిట్ బిల్లులు, కిట్ల కొనుగోలుపై అసంతృప్తిగా దర్యాప్తు చేసిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, క్రీడా శాఖ మంత్రి జోక్యం చేసుకొని నిధుల దుర్వినియోగంపై సమగ్రంగా దర్యాప్తుచేసి బాధ్యలపై చర్యలు తీసుకోని, బోర్డు ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేసారు.

# ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు

**ఎప్పటికప్పుడు జిల్లా స్థాయిలో అధికారుల సమన్వయం**

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి**



**రంగారెడ్డి ప్రతినిధి (జనంసాక్షి) :** ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం రంగారెడ్డి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన వివిధ శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణ శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసన మండలి చీఫ్ విప్ డాక్టర్ పి.మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్లు నారాయణ రెడ్డి, మను చౌదరి, దీపక్ తివారి, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్‌ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించి ప్రధాన అంశాలపై చర్చించి అవగాహన కల్పించడం జరిగింది. సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు మంచి పేరు వస్తుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు జవాబుదారి తనంతో పని చేయాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి ఐటీ, పరిశ్రమల మరియు వాణిజ్య శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 99 రోజుల పాటు చేపడుతున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా పని చేయాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో జవాబుదారీ తనంతో ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి తెలిపారు. 99 రోజుల పాటు చేపడుతున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ అందని వారిని గుర్తించి నిర్లక్షం వహించకుండా అమలు కాని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి అధికారులకు సూచించారు. శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ 99 రోజుల పాటు చేపట్టే ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో 10 అంశాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకుప్రజల వద్దకే అధికారులు వస్తున్నారన్నారు. ఇప్పటికీ రేషన్ కార్డులు, ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లను కేటాయించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన తెలిపారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 హామీలను నెరవేర్చే దిశగా పని చేస్తామన్నారు. జిల్లాలోని 8 నియోజకవర్గాలకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందని అన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా స్థాయిలో అధికారులను సమన్వయం చేసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. హౌసింగ్ ద్వారా ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి ఎప్పటికప్పుడు చెల్లింపులు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీల్లో నీటి కొరత లేకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ అవగాహన సమావేశంలో శాసన సభ్యులు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, వీర్లపల్లి శంకరయ్య, వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డిలతో పాటు వివిధ శాఖల చైర్మన్లు, జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, శ్రీనివాస్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కొందుర్గులో తప్పిన పెను ప్రమాదం

- **గ్యాస్ పైప్ లీక్ అవడంతో జరిగిన ప్రమాదం**
- **అంగన్‌వాడీ-1 లో ఎగిసిపడ్డ మంటలు**
- **ప్రాణభయంతో పరుగులు తీసిన విద్యార్థులు**
- **సమయస్ఫూర్తితో విద్యార్థులను సురక్షిత ప్రాంతానికి ? తరలించిన ఉపాధ్యాయులు**



**కొందుర్గు (జనంసాక్షి) :** కొందుర్గు మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం భారీ ప్రమాదం తప్పింది. గ్యాస్ సిలిండర్ పైపు లీక్ కావడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి, పెను కలకలం సృష్టించాయి. అదృష్టవశాత్తూ స్థానిక యువత సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో పెను ముప్పు తప్పింది. శుక్రవారం రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలకేంద్రంని అంగన్‌వాడీ కేంద్రం -1 లో వంట చేస్తున్న సమయంలో గ్యాస్ పైపు లీకై ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. ఆ సమయంలో కేంద్రంలో 18 మంది చిన్నారులు, పక్కనే ఉన్న ఎంపిపిఎస్ కొందుర్గు బాయ్స్ స్కూల్‌లో 73 మంది విద్యార్థులు ఉన్నారు. మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడటంతో విద్యార్థులు భయంతో కేకలు వేస్తూ పరుగులు తీశారు. ఉపాధ్యాయులు వెంటనే అప్రమత్తమై విద్యార్థులందరినీ సురక్షిత ప్రాంతానికి తరలించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

**విఫలమైన అగ్నిమాపక వ్యవస్థ యువతే రక్షకులు**

ప్రమాదం జరిగిన వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించాలని ఎంపీపీఎస్ కొందుర్గు బాయ్స్ స్కూల్ ఉపాధ్యాయురాలు అగ్నిమాపక టోల్ ఫ్రీ నంబర్ కి కాల్ చేసింది. వారు సకాలంలో స్పందించలేదు. ఈ క్రమంలో మంటలను ఆర్పేందుకు యువత ప్రయత్నం చేస్తున్న క్రమంలో విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేందుకు స్థానిక పెట్రోల్ బంకులను ఆశ్రయించారు. అయితే, ఒక పెట్రోల్ బంకు యాజమాన్యం అగ్నిమాపక యంత్రాన్ని ఇచ్చేందుకు నిరాకరించగా, మరో బంకులోని యంత్రాలు పనిచేయకపోవడం గమనార్హం. చివరకు గ్రామ యువత ప్రాణాలకు తెగించి సాహసోపేతంగా పోరాడి ఎట్టకేలకు మంటలను అదుపులోకి తెచ్చారు.

**అధికారుల నిర్లక్ష్యంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం**



అంగన్‌వాడీ సిబ్బంది కనీస జాగ్రత్తలు పాటించకపోవడం, లీకేజీ అవుతున్న గ్యాస్ పైపుపై నిర్లక్ష్యం వహించడం వల్లే ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. తమ పిల్లల ప్రాణాలు గాలిలో కలసిపోతాయేమోనని తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. క్షేత్రస్థాయిలో పరిశీలన ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని సమీక్షించారు. అనంతరం కొందుర్గు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాంబాబు, జిపిఓ అలివేలు ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు.

# మత్తుతో జీవితాలు చిత్తు..!

**దురలవాట్లకు దూరంగా ఉండాలి**

**పిల్లల భద్రత డ్రగ్స్ అడ్డుకట్టపై అవగాహన**

**సిఐ.రఘు రాములు. ఎస్ఐ.రాఘవేందర్**




**ధారూర్ మర్చి 06 (జనంసాక్షి) :** విద్యార్థులు,యువత దురాలవాట్లకు దూరంగా ఉండాలని అధికారులు సూచించారు.మత్తు పదార్థాలతో జీవితాలు చిత్తు అయ్యే ప్రమాదం ఉంటుందని ధారూర్ సిఐ.రఘురాములు అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలతోభాగంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా ఆదేశాలతో మేరకు శుక్రవారం నాడు ధారూర్ మండల కేంద్రంలో పిల్లల భద్రత డ్రగ్స్ అడ్డుకట్ట అనే కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ధారూర్ సీఐ రఘురాములు.ఈగల్ ఫోర్స్ మండల పరిషత్ శాఖల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాలలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా సీఐ రఘురాములు మాట్లాడుతూ... విద్యార్థులు యువకులు మత్తు పదార్థాల అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు.వాటికి బానిసలైతే జీవితాలు చిత్తు అయిపోతాయని అన్నారు.డ్రగ్స్ వినియోగిస్తే జీవితాలు రోడ్డు పాలు అవుతాయన్నారు. సమాజంలోకీర్తి,ప్రతిష్టలు కోల్పోతారని అన్నారు.కావున వాటికి దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా ఎవరైనా మత్తు పదార్థాలపై అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే నార్కోటిక్స్ టోల్ ఫ్రీ నెంబర్ 1908కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి నర్సింలు.తాహసిల్దార్ షాజిదా బేగం.పాఠశాలల ప్రధానోపాధ్యాయులు.శ్రీనివాస్ రెడ్డి. ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



**కేశంపేట, (జనంసాక్షి):** మండల పరిధిలోని కొత్తపేట గ్రామ ఇందిరమ్మ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులను గ్రామ మాజీ సర్పంచ్, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో సర్పంచ్ పట్లూరి హైమావతి సారథ్యంలో కొత్తపేట గ్రామం ప్రగతి పదంలో నడుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామంలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, కుల సంఘాల నూతన భవన నిర్మాణాలు, ప్రభుత్వ పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి పనులు జరిగాయన్నారు. గ్రామ అభి వృద్ధికి ప్రజలందరూ సహకారం అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కాడెమోని జంగయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వట్టెల అంజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగు శంకర్, నియో జకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కద్దాల శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకు లు సొడంపల్లి సంతోష్, ర్యామిడి మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## దేవాలయాలలోనే భక్తి, ప్రశాంతత

**చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ భరత్ కేతిరెడ్డిపల్లిలో మైసమ్మ దేవాలయ వార్షికోత్సవం పాల్గొన్న చేవెళ్ల మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు**

**మొయినాబాద్, మార్చ్ 06, (జనంసాక్షి):** దేవాలయాల అభివృద్ధితోనే మానవుడి మనుగడకు ప్రశాంతత, భక్తి లభిస్తుందని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్భరత్, చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్రెడ్డి, కేతిరెడ్డిపల్లి సర్పంచ్ గోడుగు యాదయ్యలు అన్నారు. మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో మైసమ్మ దేవాలయ మొదటి వార్షికోత్సవాన్ని హోమాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు, పూజారులు మైసమ్మ దేవాలయం ఎదురుగా హోమాలు నిర్వహించి అమ్మవారికి పూలు, పండ్లు, నైవేధ్యం సమర్పించి మహామంగళ హారతి నిర్వహించారు. దీంతో కేతిరెడ్డిపల్లి గ్రామంలో మైసమ్మ దేవాలయ మొదటి వార్షికోత్సవం భక్తి పాటలతో మారుమోగింది. అమ్మవారి వార్షికోత్సవంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్భరత్ తో పాటు చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ శైలజఆగిరెడ్డి, కేతిరెడ్డిపల్లి సర్పంచ్ గోడుగు యాదయ్యలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో దేవాలయాలను అభివృద్ధి చేసుకుంటే ప్రజలకు ప్రశాంతత, భక్తి లభిస్తుందన్నారు. భక్తితో చెడు అలవాట్లకు దూరంగా ఉంటారని సూచించారు. భక్తి పారాయణం ప్రజల కు ఎంతో అవసరం అన్నారు. కేతిరెడ్డిపల్లి గ్రామంలో మైసమ్మ దేవాలయం నిర్మించి సంవత్సరం పూర్తి చేసుకోవడంతో ఘనంగా అమ్మవారి ఆలయ నిర్మాణ వార్షికోత్సవం జరుపుకున్నందుకు గ్రామస్తుల కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదయ్య, పంచాయతీ కార్యదర్శి తారాబాయ్, ఉపసర్పంచ్ గోటూరి అనితరెడ్డి, ప్రశాంత్ రెడ్డి, దారెడ్డి కృష్ణారెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



## రామంతాపూర్‌లో సత్యనారాయణ స్వామి రథోత్సవం వైభవంగా

**వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు మందముల పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్ మార్చి 06 (జనంసాక్షి):** రామంతాపూర్ ఇందిరానగర్‌లో ఉన్న శ్రీరామ సత్యనారాయణ స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం సాయంత్రం రథోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. భక్తుల హర్షధ్వానాల మధ్య స్వామి వారి రథోత్సవం ఘనంగా సాగింది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కోట్ల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రథోత్సవ వేడుకలకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా ఆయన ఆలయానికి చేరుకుని శ్రీరామ సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి రథోత్సవంలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదాలు పొందారు. రథోత్సవం సందర్భంగా భక్తులతో కలిసి నడుచుకుంటూ పరమేశ్వర్ రెడ్డి వారికి అభివాదం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలు భక్తుల ఉత్సాహంతో ఎంతో భక్తి శ్రద్ధల మధ్య జరిగాయి. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ ప్రాంతానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాఫిక్, డివిజన్ అధ్యక్షుడు రఫీక్, వల్లపు శ్రీకాంత్ యాదవ్, గరిక సుధాకర్, సాగ శ్రీధర్, ఉపేందర్ రెడ్డి, గుండమ్మనేని భాస్కర్ గంగపుత్ర, పూస సత్తన్న, ముత్యాల బాబు, బుల్లెట్ అశోక్, అంబిక, శ్రీలత, నామ్ రాజీ రెడ్డి, సందీప్, భాస్కర్, సచిన్, వినేష్, చింటూ, శంకర్, రాజు, కేబుల్ అశోక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



### ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

## 99 రోజుల కార్యాచరణకు ఉప్పల్‌లో శ్రీకారం

- **ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్, మార్చి 06 (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని ఉప్పల్ నియోజకవర్గంలో ఘనంగా ప్రారంభించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు సంబంధించిన ఈ కార్యక్రమాన్ని ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం మార్చి 6 నుంచి జూన్ 12 వరకు కొనసాగనుంది. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ సౌశీల్యా రాణి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఇందులో మహిళల ఆరోగ్య నిపుణులు, ఎముకల నిపుణులు, కంటి వైద్యులు, బాల వైద్యులు, దంత వైద్యులు, సాధారణ వైద్యులు వంటి వివిధ విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొని ప్రజలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు అందించారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో ఉప్పల్ పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మొదటి రోజున నిర్వహించిన వైద్య శిబిరంలో మొత్తం 261 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందించినట్లు వైద్యులు తెలిపారు.



### ఉప్పల్‌లో అంతర్జాతీయ

## మహిళా దినోత్సవ వేడుకలు

**మహిళలతో కలిసి కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్, (జనంసాక్షి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలో ఘనంగా వేడుకలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మహిళలతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు మరియు జిహెచ్ఎంసి మహిళా సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మహిళలకు టిఫిన్ బాక్సులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండి సమాజ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయాలు వంటి అన్ని రంగాల్లో రాణిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. రాజకీయాల్లో కూడా మహిళలు చురుకుగా పాల్గొని నాయకత్వ స్థానాలకు ఎదగాలని ఆయన సూచించారు. మహిళల అభివృద్ధి కోసం భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింతగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనసూయ రెడ్డి, సుభద్ర, అందాలు, లక్ష్మీ, సత్యవతి, సువర్ణ, రేణుక, ఉమా, మౌనిక, చంద్రకళ, అంజలి, శారద, ప్రేమలత, వెంకటమ్మ, హసీనాబేగం, సావిత్రి మహి ళలు, జిహెచ్ఎంసి మహిళా సిబ్బంది, చిలుకానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేశారు.

## చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

### తాండూర్ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పట్లొల్ల నర్సిములు



**యాలాల (జనంసాక్షి) :** వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని తాండూర్ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పట్లొల్ల నర్సిములు పేర్కొన్నారు. శుక్రవారం యాలాల మండల్ కేంద్రం లోని చావడి దగ్గరా కీర్తిశేషులు మాజీ సర్పంచ్ పేరి నారాయణరెడ్డి జ్ఞాపకార్ధంగా యాలాల్ మండల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రానికి ముఖ్య అతిథిగా తాండూర్ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పట్లోల నర్సిములు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం దోహదపడుతుందని తెలిపారు.

**చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు.**

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిహెచ్. శివయ్య,ఉప సర్పంచ్ మల్కిరెడ్డి శోభారాజు రెడ్డి, వికారాబాద్ జిల్లా మాజీ కో-ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబా,ఎయంసి డైరెక్టర్ గోనెగరి శ్రీనివాస్, ఎయంసి డైరెక్ట్ రాజు వార్డ్ నెంబర్లు గడ్డం బస్వరాజ్ గౌడ్,శేఖర్, నర్సమ్మ, ఉమేష్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యూ. బుగ్గప్ప గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోల్ నాగయ్య,కార్యదర్శి హైమద్, సహాయ కార్యదర్శి గొల్ల చందు, గ్రామ కమిటి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ నాయి, పావని,మైను, బుర్ర పూరి నర్సిములు,సంకారం లాలు, గడ్డం సత్యప్ప గౌడ్,సంజప్ప,పోస లాలు,ఉప్పలి నర్సిములు, మ్యాదరి వేణు,మౌలానా, రజాక్, పేరి మధు,కార్తీక్, మ్యాదరి బాలు,ప్యాక్, దూస వెంకటేష్ పాల్గొన్నారు.

# చేవెళ్ల లో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి కార్యక్రమం

## చేవెళ్ల మున్సిపాలిటి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాను
## చైర్మన్ దేవర సమతవెంకట్ రెడ్డి




**చేవెళ్ల, (జనంసాక్షి):** చేవెళ్ల మున్సిపాలిటి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమతవెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు చేవెళ్ళ పురపాలక సంఘం నందు 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రారంభ సమావేశ కార్యక్రమం పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. చేవెళ్ళ మునిసిపాలిటీ చైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, అధ్యక్షతనలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మునిసిపల్ కమిషనర్ వెంకటేశం, వైస్ చైర్ పర్సన్ రాములు గౌడ్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, మెప్మా సంఘ మహిళలు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలు, మునిసిపల్ సిబ్బంది ఈ సమావేశానికి హాజరైనారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్, కమిషనర్ లు మాట్లాడుతూ... చేవెళ్ల పురపాలక సంఘం పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయటం, ఈ కార్యాచరణ ప్రణాళిక ద్వారా పౌర సేవలను మరింత వేగవంతం చేయడమే కాకుండా, పరిసరాలను పరిశుభ్రంగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమావేశంలో వివరించారు. రోడ్ల వెంట,కాలనీ లల్లో వున్న చెత్తను తొలగించడం వంటి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడం. మున్సిపాలిటి పరిధిలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడం, ప్రజల్లో అవగాహన తేవడానికి 2కె 5కెరన్ నిర్వహించడం, జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, మేయర్లు చైర్‌పర్సన్‌లకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళి కపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాల నిర్వహణ ఉంటుందని తెలిపారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం గురించి ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి చైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ సందర్శించి పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్‌లు బండారి శైలజాఆగి రెడ్డి, కళ్యాణి యాదగిరి, మధుసూదన్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, వివిధ వార్డు సభ్యులు, అధికారులు రాఘవేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యత

## మున్సిపల్ అధికారుల ప్రతిజ్ఞ




**తాండూరు మార్చి 6(జనంసాక్షి):** పట్టణ పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత అని మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం తాండూరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది కలిసి ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని 12 వార్డులో జిమ్ పార్క్ వద్ద క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ పరిసరాలను అందరు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పట్టణాన్ని సుందరంగా ఉంచడంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, శానిటరీ ఇనుస్పెక్టర్లు ఉమేష్, వెంకటయ్య, టౌన్ ప్లానింగ్, వార్డు ఆఫీసర్లు, పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్ తో కిరాణా షాపులో మంటలు.

## పూర్తిగా కాళీ బూడిదైన సామాగ్రి 5 లక్షలకు పైగా నష్టం



**మర్పల్లి మార్చ్ 06 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలోని పాతబస్టాండ్ కోట మర్పల్లి చౌరస్తా వద్ద గురువారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం సంభవించి కిరాణా దుకాణం పూర్తిగా కాళీ బూడిదయింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దుకాణ యజమాని లక్ష్మణ్‌కు రాత్రి సుమారు 12 గంటల సమయంలో వైర్లు కాలుతున్న వాసన రావడంతో షాప్ వద్దకు వెళ్లాడు. షట్టర్ లోపలి నుంచి పొగలు రావడం గమనించి వెంటనే షట్టర్ తెరిచి చూడగా లోపల మంటలు చెలరేగాయి. ఈ ఘటనను గమనించిన ఇరుగు పొరుగు వారు వెంటనే అక్కడికి చేరుకుని నీటి బకెట్లతో మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. మరోవైపు కొందరు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. అయితే మంటలు వేగంగా వ్యాపించడం తో షాప్‌లో ఉన్న సరుకులు, ఫ్రిడ్జ్, ఇతర సామాగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న ఫైర్ ఇంజన్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే అప్పటికే భారీ ఆస్తి నష్టం సంభవించినట్లు తెలిపారు. ఫ్రిడ్జ్ వద్ద వైరింగ్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటనలో తీవ్రంగా నష్టపోయానని సుమారుగా 5 లక్షల పైగా నష్టం వాటిల్లిందని దుకాణ యజ మాని లక్ష్మణ్‌ను ప్రభుత్వం, దాతలు ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## రంగారెడ్డి జిల్లాలో
# ప్రజా పాలన కార్యక్రమంపై సమావేశం

### ప్రజా పాలన కార్యక్రమంపై అధికారులతో సమావేశం
### ప్రభుత్వ పథకాల అమలుపై అధికారులతో చర్చ




**ఇబ్రహీంపట్నం, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్ కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కలెక్టర్ నారాయణ రెడ్డి, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లాలో అమలు అవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు అందుతున్న సేవలపై అన్ని అంశాలపై చర్చించారు. ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. అలాగే జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనుల స్థితిని పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా అన్ని శాఖల అధికారులు బాధ్యతగా పనిచేయాలని సూచించారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో
## జగన్ గూడ అనాధ ఆశ్రమంలో అన్నదానం



**శామీర్ పేట, (జనంసాక్షి):** అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ పిఆర్ఓ రాయబారపు రవి రాజు అన్నారు. శుక్ర వారం అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సేవలో భాగంగా మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని జగ్గం గూడ లో ది హోమ్ ఫర్ డిజ బుల్ అనాధ ఆశ్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రతి మధు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా రాయబారపు రవి రాజు మాట్లాడుతూ.. అయ్యప్ప భక్తులందరూ ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యం గురు స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్ల గురవయ్య, రాష్ట్ర జోనల్ సెక్రెటరీ జాప మల్లేష్, మేడ్చల్ జిల్లా సెక్రెటరీ సామల బుచ్చిరెడ్డి, పరమేష్ యాదవ్, వట్టెల సాయికుమార్, ఏబీవీపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేశవరం పాఠశాల విద్యార్థిని షేక్ సుహాన
## మెరిట్ స్కాలర్‌షిప్ కు ఎంపిక

**శామీర్ పేట్, మార్చి 6(జనంసాక్షి):** ఎన్ఎంఎంఎస్ మెరిట్ స్కాలర్‌షిప్ టెస్టులో మూడు చింతల పల్లి మున్సిపాలిటీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేశవరం విద్యార్థిని అయిన షేక్ సుహాన ఎంపిక కావడం అభినందనీయమని వర్ణిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు సుహానను అభినందించారు . జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేశవరం నుండి సుహాన స్కాలర్‌షిప్ టెస్టులో ఎంపిక కావడం వలన మిగతా విద్యార్థులకు ఆదర్శప్రాయంగా నిలిచిందని విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీలోని పరిసరాల పరిశుభ్రతే
## లక్ష్యం : ఎంసి పల్లి మున్సిపల్ చైర్మన్ జాం రవి

**శామీర్ పేట్, మార్చి 6(జనంసాక్షి):** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమములో భాగంగా శుక్రవారం రోజు మూడు చింతలపల్లి పురపాలక సంఘము నందు రోడ్లను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జాం రవి వైస్ చైర్మన్ మోర్సుబాయ్ శశిరేఖ, కమిషనర్ పవన్ కుమార్, కౌన్సిలర్లు ర్యాకల నీరజ్ గౌడ్, నవీన్ నాయక్ ,ముద్దం పాపిరెడ్డి, వంగ ప్రియాంక రెడ్డి, చిన్న లచ్చ సరిత శ్రీనివాస్, రమేష్, జ్యోతి, స్వామి, గోవర్ధన్ రెడ్డి, పెద్దిరెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## లింగన్ పల్లి ప్రాథమిక పాఠశాలలో
# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**బొంరాస్ పేట, (జనంసాక్షి):** మండల పరిధిలోని లింగన్ పల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఒకరోజు పాటు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయురాలుగా మహేశ్వరి, మండల విద్యాధికారిగా హర్షవర్ధన్,ఉపాధ్యాయులుగా మౌనిక,ఇందుప్రియ, దివ్యశ్రీ, అక్షర, శ్రీరామ్, సాయికిరణ్ ,దివ్యశ్రీ ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీహరి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు అమూల్య తదితరులు పాల్గొన్నారు.







ఎంత ఎత్తుకు ఎదిగినా సొంత గ్రామాన్ని మరువని మనసున్న నేత ఆయన. తాతలు తల్లిదండ్రులు చూపిన సేవాబాటలోనే సాగిపోతున్న బాధ్యత గల నాయకుడు. సాటివారికి నేనున్నానంటూ భరోసా ఇవ్వడంలో తనకు తానే సాటిగా నిలుస్తున్నాడు. ఊరి ప్రజల కష్టసుఖాల్లో నిత్యం వారి వెన్నంటే ఉంటూ పెద్దదిక్కుగా నిలుస్తున్నాడు. పేదల అవసరాలు తీరేలా భారీస్థాయిలో ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తున్న ఆయనే జిల్లా మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షులు అయ్యూబ్ అన్సారీ. పుట్టిన గడ్డ పట్ల తన మమకారాన్ని చాటుతూ అందరి మన్ననలు పొందుతున్నారు.

వికారాబాద్, మార్చి 6 (జనంసాక్షి) :



# ఉన్నదాంట్లో ఊరికోసం..

- అన్నీ తానై అండగా నిలుస్తున్న అయ్యూబ్ అన్సారీ
- ఎంత ఎదిగినా తాత, తల్లిదండ్రులు నేర్పిన సేవలోనే ఉంటా
- కరీంపూర్ కుటుంబీకులకు ఇచ్చిన మాట ప్రకారం అన్నింటా సాయం
- వికారాబాద్ జిల్లా మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షులు అన్సారీ

**వికారాబాద్** నియోజకవర్గం కోట్‌పల్లి మండల పరిధిలోని కరీంపూర్ తన గ్రామ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావిస్తున్నారు. ఎన్నికలున్నా లేకున్నా.. లేకున్నా కుల మత బేధాలు లేకుండా ఒకే కుటుంబంలా కరీంపూర్ గ్రామాన్ని తీర్చిదిద్దడంలో తనవంతు పాత్ర పోషిస్తున్నారు. తన కుటుంబ సభ్యులకు ఇచ్చిన మాట ప్రకారం పెళ్ళి కానుకగా ఆడబిడ్డల పెళ్ళికి 1,01,100 రూపాయలు, మగపిల్లల పెళ్ళికి 51,100 రూపాయలు, గ్రామంలో ఎవరి పెళ్లి జరిగినా ఉచితంగా ఫంక్షన్ హాల్ వంటి ఎన్నో సహాయ సహకారాలు అందిస్తున్నారు. గ్రామంలో అనారోగ్యంతో, ఏదైనా కారణంతో ఎవరు మరణించినా 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తానని



గ్రామస్తులు హామీనిచ్చారు. ఆ మాటకు కట్టుబడి ఏదైనా కార్యక్రమాలు జరిగినప్పుడు తోడుంటున్నారు. వ్యవసాయం చేసుకునే రైతు ఎద్దుల కోసం కూడా చేయూతనిస్తున్న అయ్యూబ్ అన్సారీ ఉదారత గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు.

**ఆడబిడ్డలకు అండగా..**

ఇటీవల పహిల్మానోళ్ల జహీగిర్ కుమార్తె ఇర్ఫానబేగం పెళ్ళి కార్యక్రమం ఉండగా తల్లి లేని ఆడబిడ్డకు అండగా ఉండి పెళ్లి చేశారు. అలమారితో పాటు 50 జతల బట్టలు, 3 తులాల బంగారం గొలుసు, 15 తులాల వెండి పట్టీలు, సుమారు 30 వేల ఫ్రిజ్, వాషింగ్ మషీన్ డ్రెస్సింగ్ టేబుల్ అందజేశారు. మంచి భోజనాలతో బంధువులుంతా గర్వపడేలా సుమారు 12 లక్షలతో పెళ్ళి చేయడం సంతోషంగా ఉందన్నారు. గ్రామస్తులకు ఇచ్చిన మాట మేరకు కరీంపూర్‌లో పెళ్లి చేసుకున్న వారికి భరోసాగా నిలుస్తున్నారు. పేదలకు తోడుగా నిలవడం తనకెంతో గర్వంగా, ఆనందంగా ఉందని అన్సారీ అన్నారు. భవిష్యత్తులో గ్రామంలో ఎవరి



వివాహం జరిగినా ఈ సహాయాన్ని అందిస్తానని గుర్తుచేశారు. కరీంపూర్ గ్రామ ప్రజలు నా కుటుంబ సభ్యులతో సమానమని, ఊపిరి ఉన్నంతవరకు వారితో సత్సంబంధాలతో ఉంటానని చెప్పారు. వర్షాకాలంలో భారీగా కురిసిన వర్షాలకు మర్పల్లి మండలం కల్కోడా గ్రామంలో వాగు ఉధృత్తికి పూర్తిగా నీటిలో ఇండ్లు మునిగిపోయి ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు అన్సారీ అన్నీ తానయ్యారు. ముంపు ప్రాంతాన్ని సందర్శించి కుల మతాలకతీతంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. పాడైపోయిన పంట పొలాలను పరిశీలించి జిల్లాస్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. జిల్లా కాంగ్రెస్‌లో మచ్చలేని మహా నాయకుడిగా ఎదుగుతూ సేవా కార్యక్రమాలు



చేస్తున్న అయ్యూబ్ అన్సారీ సేవా కార్యక్రమాల పట్ల వికారాబాద్ జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అభినందనల వర్షం కురుస్తోంది.



## విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, జామెంట్రీ బాక్స్

### అందజేసిన వంజరి ప్రవీణ్

**కాప్రా, మార్చి 6 (జనంసాక్షి) :** విద్యార్థులు ఉన్నంత లక్ష్యాన్ని సాధించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మీర్‌పేట్ హెచ్‌బి కాలనీ డివిజన్‌లోని సెయింట్ పాల్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు బిఆర్ఎస్ నాయకుడు, మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ మాజీ అధ్యక్షులు వంజరి ప్రవీణ్ కరిపే సహకారంతో ఏర్పాటు చేసిన ఎగ్జామ్ ప్యాడ్, జామెంట్రీ బాక్స్‌లను కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల చదువు కోసం ప్రోత్సహిస్తున్న వంజరి ప్రవీణ్ కరిపే ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, గొల్లూరి అంజయ్య పాల్గొన్నారు.

## సివిల్స్ ఫలితాల్లో అమిగోస్ విద్యార్థుల ప్రతిభ



**ముషీరాబాద్, మార్చి 6 (జనంసాక్షి)** : సివిల్స్ పరీక్షా ఫలితాల్లో అమిగోస్ ఐఏఎస్ అకాడమీ అభ్యర్థులు ప్రతిభ చాటారు .ఈ సందర్భంగా గాంధీనగర్‌లోని అమిగోస్ ఐఏఎస్ అకాడమీ నిర్వాకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రోగ్రాం డైరెక్టర్ మధు, మెంటర్స్ జయేందర్ ,పెంచలయ్య, నిఖిల్ , అభ్యర్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సివిల్స్ ఫలితాల్లో తమ అకాడమీ అభ్యర్థులు తమ ప్రతిభను కనబరిచారని తెలిపారు. ముఖ్యంగా శ్రీకాకుళం కు చెందిన రాము (463) ర్యాంకు సాధించగా, కేరళకు చెందిన కాజల్ రాజ్ (167 ) ర్యాంక్స్ , యశ్వంత్ కుమార్ (409), శ్రవణ్ కుమార్ (768) ర్యాంకులు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా వీరిని అకాడమీ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ ర్యాంకులు సాధించడం పట్ల క్రమశిక్షణతో కూడిన శిక్షణ పొందడం ద్వారా ఈ ఫలితాలు సాధించామని ఆనందం వ్యక్తం చేశారు.



## విద్యలో రాణించి ఉన్నత పదవులకు ఎదగాలి

**మోమిన్‌పేట మార్చి 6 (జనం సాక్షి) :** నిరుపేద కుటుంబాలకు చెందిన బాలికలు ఉన్నత విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని మండల బిజెపి అధ్యక్షుడు ఆశిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బిజెపి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డ జన్మదిన పురస్కరించుకొని మోమిన్‌పేట మండలంలోని మల్‌రెడ్డిగూడెం, చంద్రాయన్‌పల్లి, గ్రామాల్లో నిరుపేద విద్యార్థుల సహాయర్థం జెకెయం ఆర్ ఫౌండేషన్ నుండి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మోమిన్‌పేట్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఆశీరెడ్డి, మల్ రెడ్డి గూడెం సర్పంచ్ నిర్మల, ఉపేందర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు ఆంజనేయులు, విక్రమ్ రెడ్డి, కార్యకర్తలు మైపాల్, రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు

## తలకొండపల్లి మాజీ ఎంపీపీ,బారాస సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి మార్చి06 (జనంసాక్షి):** మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని తలకొండపల్లి మాజీ ఎంపీపీ,బారాస సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు.తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు రంజాన్ ఇఫ్తార్ విందును శుక్రవారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన





మాట్లాడుతూ.. కుల మతాలకు అతీతంగా మానవ సంబంధాలు,బంధాలు బలపడ టానికి ఇలాంటి ఇఫ్తార్ విందు కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు.ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని అన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులు ఇచ్చే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రత్యేకగా నిలుస్తాయన్నారు. అనంతరం హిందూ,ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందు ఆరగించారు.ఈ కార్యక్రమంలో వెల్జాల్ సర్పంచ్ వారణాసి రాములమ్మ,వెంకటేష్,ఉప సర్పంచ్ విజయలక్ష్మి విజయకుమార్, రంగారెడ్డి జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు ముజుబుర్ రెహమాన్,మజీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్,వార్డు సభ్యులు శు భాన్,కటికల శేఖర్,బారాస సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్,మన్నాన్, మహమ్మద్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



# అంబరాన్నంటిన హోలీ సంబరాలు

**మొయినాబాద్ (జనంసాక్షి) :** గ్రామాలలో రెండు రోజులపాటు హోలీ పండుగను చిన్నాలు పెద్దలు ఆనందంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని మూర్తుజగుడ మున్సిపల్ కౌన్సిలర్ విక్రమ్ రెడ్డి మాజీ సర్పంచ్ పాలమాకుల కృష్ణ యాదవ్ నాయకులు యువకులు కలిసి చిన్నలు పెద్దలతో వివిధ రంగులు చల్లుకొని ఆనందాన్ని పంచుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హోలీ పండుగ ప్రతి సంవత్సరం ప్రజలకు ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు హోలీ ఆడడం వలన ఆనందంతో పాటు ఎంతో ఉత్సవ నింపుతుందని పేర్కొన్నారు హోలీ సంబరాలు గ్రామ గ్రామాన జరుపుకోవడం దేశవ్యాప్తంగా హోలీ సంబరాలు సంబరాలు అంటడం సాంప్రదాయ పనికి ప్రతి ఒక్క అని పేర్కొన్నారు ముఖ్యంగా హిందువులకు హోలీతోపాటు దసరా దీపావళి సంక్రాంతి ఉగాది ఎంతో ముఖ్యమైన పండుగలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం




**తలకొండపల్లి మార్చి 06(జనంసాక్షి):** విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి,తోటి వారికి బోధన జరిపే స్వపరిపాలన దినోత్సవాన్ని తలకొండపల్లి మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.సుమారు 20మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠశాలలో విద్యా బోధన చేశారు.ప్రధానోపాధ్యాయురాలుగా భార్గవి,మండల విద్యాధికారిగా అరుణ,కలెక్టర్ గా ఐశ్వర్య,ఉపాధ్యాయులుగా అఖిల్,కిషోర్, సంజయ్,సాయికుమార్,సుహాన,శ్రీవల్లి,రక్షిత,జయశ్రీ,లు వేషధారణలు వేసుకుని చక్కగా తమ పాత్రలను పోషించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు పండుగ అంజయ్య, ఉపాధ్యాయులు ఐలయ్య, దివ్య, అండాలు, రాఘవేందర్,పుష్ప,విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు విడనాడి జీవితాలను నాశనం చేసుకోకండి

## నాటు సారా గంజాయి అలవాటు పడకుండా యువత అన్ని రంగాల్లో ముందుకు సాగాలి : నార్కోటిక్స్ ఎస్పీ ఉపేందర్

**మోమిన్‌పేట మార్చ్ 6 (జనంసాక్షి) :** ప్రభుత్వ ఆదేశాలు మరియు డీజీపీ తెలంగాణ పోలీస్ మార్గదర్శకత్వంలో, అలాగే ఈగల్ ఫోర్స్ తెలంగాణ ఆధ్వర్యంలో మరియు జిల్లా ఎస్పీ స్నేహ్ మెహ్రా వికారాబాద్ జిల్లా ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మోమిన్ పేట సర్కిల్ పరిధిలోని డ్రగ్స్ నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడినవి.ఈ కార్యక్రమాలు పిల్లల భద్రత డ్రగ్స్ కు అడ్డుకట్ట అనే అంశంపై నిర్వహించబడినవి మోమిన్ పేట మండలంలోని మేకవనంపల్లి, ఎన్కతల, మొరంగపల్లి గ్రామాల పాఠశాల ప్రాంగణాలలో విద్యార్థులు మరియు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా మోమిన్ పేటలోని రైతు వేదిక వద్ద కూడా ప్రజలతో సమావేశం నిర్వహించి డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలపై వివరించారుఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ యువత మరియు విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా సమాజంలోని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా కుటుంబాలు మరియు సమాజాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుందని తెలిపారు.ప్రజలు తమ పరిసరాల్లో మత్తు పదార్థాల (నార్కోటిక్స్)కు సంబంధించిన ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే




వెంటనే ఆంటీ నార్కోటిక్స్ టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు సమాచారం ఇవ్వాలని, లేదా 8712671111 వాట్సాప్ నెంబర్ కు వివరాలు పంపాలని సూచించారు. సమాచారం అందించిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడుతుందని, వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీతారాం ఎస్పీ నార్కోటిక్స్ ఈగల్ ఫోర్స్ ఉపేందర్ డిఎస్పీ ఈగల్ ఫోర్స్, జి. వెంకట్ సీఐ సర్కిల్ సిబ్బంది అలాగే స్తానిక మండల ఎక్సైజ్ శాఖ అధికారులు ,ఎంపీడీవో, సృజన సాహిత్య తాసిల్దార్ రవీందర్ సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజా సంఘాల నాయకులు మరియు ఆయా గ్రామాల సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్ లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అని మోమిన్ పేట ఎస్ఐ భరత్ భూషణ్ పి యస్ సిబ్బంది కార్యక్రమాన్ని విజయవంతం చేసినా ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు

# అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతోనే చెడు వ్యసనాల బారిన యువత



**మర్పల్లి మార్చి (జనంసాక్షి)** అధికారులు, ప్రజాప్రతినిధులు సరైన పర్యవేక్షణ చేయకపోవడంతోనే యువత చెడు వ్యసనాల బారిన పడుతున్నారని పలువురు అభిప్రాయపడ్డారు. మండలంలో మాదక ద్రవ్యాల రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోకపోవడంతో అవి ప్రతి ఒక్కరికి సులభంగా అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాలు సులభంగా లభించడం వల్లనే కొంతమంది యువత వాటిని సేవిస్తూ తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసు శాఖ, ఎక్సైజ్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి, రవాణా మార్గాలపై కఠిన నిఘా పెడితే మాదక ద్రవ్యాల సరఫరాను అరికట్టడం సాధ్యమవుతుందని తెలిపారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకొని మాదక ద్రవ్యాల రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటేనే యువతను చెడు వ్యసనాల నుంచి కాపాడి యువతకు మంచి భవిష్యత్తు స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఆదర్శ ప్రాయంగా పూర్తి చేయాలి

## మండల అభివృద్ధి అధికారి బి.నర్సిములు




**ధారూర్ (జనంసాక్షి) :** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఆదర్శ ప్రాయంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారి బి.నర్సిములు అన్నారు.ప్రజా పాలన ప్రజా ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యాచరణ పై మండల స్థాయి అధికారులు. గ్రామాల సర్పంచులు. పంచాయతీ కార్యదర్శులతో శుక్రవారం నాడు మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మార్చి 6 న పరిసరాల పరిశుభ్రత ప్రారంభమైన కార్యక్రమం 99 రోజుల పాటు కొనసాగుతుందన్నారు. గ్రామా స్థాయి నుంచి మండల స్థాయి వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు.పాఠశాలలు ఇతర కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్యం. సంక్షేమం.పిల్లల భద్రత. వ్యవసాయం, విద్య.యువత మరియు క్రీడలు.మహిళలు. పర్యావరణం వంటి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమాలన్నింటిని ఆదర్శప్రాయంగా తీసుకుని పూర్తి చేసేలా మండల గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులు అధికారులు సిబ్బంది సహకరించాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో తహశీల్దార్ సాజిద బేగం. ఎంపీవో షఫీఉల్లా ఖాన్.ఏపీవో రాములు,ఏ ఈలు.పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చేవెళ్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 113వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు



**చేవెళ్ల, మార్చి 06 (జనంసాక్షి)** చేవెళ్ల మున్సిపల్ కేంద్రం లోని చేవెళ్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శక్రవారం నాడు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా చేవెళ్ల అడిషనల్ జిల్లా జడ్జి శ్రీ బృంగి శ్రీనివాసులు మహిళా న్యాయవాదులకు, కోర్ట్ సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్త్రీలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా అన్నీ రంగాలలో ముందుకు సాగాలి అని, సమాజ అభివృద్ధిలో భాగం కావాలి అని అన్నారు. సుపేరేండెంట్ ఇందిరా మాట్లాడుతూ...మహిళలు అన్నీ రంగాలలో విద్య, వైద్యం, రాజకీయం, క్రీడా ల్లో, అవని నుండి అంతరిక్షం వరకు పురుషులతో సమానంగా పనిచేస్తున్నారు అని అన్నారు. ఆడపిల్లలకి విద్యార్థి దశనుండి తమ తల్లి తండ్రులు సరైన సహకారం అందిస్తే మహిళలు మరింత ముందు కి వెళ్తారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో చేవెళ్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కృష్ణ గౌడ్, ముకురం నర్సిములు, జనరల్ సెక్రటరీ మహేష్ గౌడ్, మహిళా న్యాయవాదులు మాధురి, రోజా రెడ్డి, ఏ.ఓ.స్వరూప, సుపేరేండెంట్ కృష్ణవేణి, మహిళా న్యాయవాదులు మాధురి, రోజా రెడ్డి, ప్రవీణ,పూజ, లోకేశ్వరి, మీనా, కోర్ట్ సిబ్బంది మాధురి,కవిత, భావన, జ్యోతి, హరిత, ప్రశాంతి, అనసూయ, సరస్వతి, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబెర్స్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన




**నవాబ్‌పేట మార్చి6 (జనంసాక్షి) :** మహమ్మారి పట్ల యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. తొలుత సరదాగా ప్రారంభమయ్యే చిన్న చిన్న అలవాట్లు కాలక్రమేణా ప్రాణాంతకమైన వ్యసనాలుగా మారి, వ్యక్తిగత జీవితంతో పాటు సమాజాన్ని కూడా సర్వనాశనం చేస్తాయని హెచ్చరించారు. ముఖ్యంగా పసిపిల్లలను డ్రగ్స్ ఊబిలోకి దించడం అనేది క్షమించరాని నేరమని, అటువంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. విద్యార్థులు చెడు స్నేహాలకు, అలవాట్లకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో కూడిన ఉత్తమ అలవాట్లను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. , డ్రగ్స్ అనేది కేవలం ఒక వ్యక్తిగత సమస్య కాదని, ఇది ఒక 'ఆర్గనైజ్డ్ క్రైమ్' (వ్యవస్థీకృత నేరం) అని అభివర్ణించారు. మన రాష్ట్ర అభివృద్ధిని, దేశ భవిష్యత్తును దెబ్బతీయడానికి శత్రువుల చేతిలో డ్రగ్స్ ఒక మారణాయుధంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పౌరుడు ఈ విషయంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో డ్రగ్స్ సరఫరా లేదా వాడకం గమనిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అదేవిధంగా, విద్యార్థుల భద్రతపై దృష్టి సారిస్తూ వారికి 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్' పై అవగాహన కల్పించారు. చిన్న వయసులోనే తమకు ఎదురయ్యే అసౌకర్యాలను గుర్తించి, ధైర్యంగా తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. విద్యార్థులు జీవితంలో ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, ఆ లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలే తప్ప పక్కదారి పట్టకూడదని హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక ఆర్థిక నష్టాలను వివరించారు.

# శ్రీవారి కల్యాణం కమనీయం

### వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**తలకొండపల్లి మార్చి 06(జనంసాక్షి):** తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో స్వయంభుగా ఏకశిలలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం ఆలయ సమీపంలో కళ్యాణ మండపంలో శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం కన్నులు విందువుగా జరిపించారు.స్వామివారి కల్యాణాన్ని వేద పండితులు రామాంజనచార్యులు,గోపాలచార్యుల మంత్రోచ్చారణల మధ్యన భాజా భజంత్రీలతో వైభవోపేతంగా ఆలయ చైర్మన్ లట్టుపల్లి రాజ్ కుమార్ రెడ్డి దంపతులచే ఘనంగా జరిపించారు.కళ్యాణాన్ని తిలకించడానికి దేవుని పడకల్ గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ లట్టుపల్లి రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..దైవ సంకల్పం గొప్పదని నమ్మిన భక్తుల కోరికలు నెరవేర్చినప్పుడే దేవాలయాలకు భక్తులు దైవదర్శనానికి అధిక సంఖ్యలో వస్తారని అన్నారు.స్వామివారి కల్యాణానికి పెద్ద ఎత్తున భక్తులు రావడం చాలా సంతోషమని





అన్నారు.మనం ఎంత కష్టపడి పని చేసినా,ఎంత సంపాదించినా చివరకు వారి ఇష్ట దేవుళ్ళను నమ్ముకుని ప్రార్థన చేయడం ప్రతి మానవుని సాంప్రదాయమని గుర్తు చేశారు.స్వామివారి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని పాడిపంటలతో,ఆరోగ్యంగా సుభిక్షంగా ఉండాలని దేవుడిని కోరుకున్నట్లు తెలిపారు.అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.స్వామి వారి కళ్యాణంలో దేవుని పడకల్ సర్పంచ్ అనిత మల్లేష్,తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి,పిఎసిఎస్ మాజీ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,మాజీ సర్పంచ్ కాడామోని శ్రీశైలం,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్,మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రమాదేవి,జగ్గారెడ్డి,మధుసూదన్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ తిరుపతి,స్వామి గౌడ్,శంకర్ నాయక్,రామస్వామి,మాజీ ప్రజాప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు,ప్రజలు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తుంది

### తెలంగాణ ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో సీఐ శ్రీనివాసరావు

**ధారూర్ మర్చి 06( జనం సాక్షి) :** మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ధా రూర్ సిఐ రఘురాములు ఆధ్వర్యంలో ఏర్పాటు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తెలంగాణ ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో సీఐ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ...విద్యార్థులకు.గ్రామస్తులకు అవగాహన కల్పించారు.యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును పూర్తిగా నాశనం చేస్తుందని అన్నారు.కొంతమంది తాత్కాలిక ఆనందం కోసం డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడుతూ తమ జీవితాన్ని ప్రమాదంలో పడేస్తున్నారని యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి విద్య,క్రీడలు,మంచి అలవాట్ల వైపు దృష్టి పెట్టాలని సూచించారు.గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని గ్రామాల్లో ఎవరైనా మాదకద్రవ్యాలను విక్రయిస్తున్నారని తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.సమాజం కలిసి పనిచేస్తేనే ఈ సమస్యను పూర్తిగా నివారించగలమని తెలిపారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై



ప్రత్యేక శ్రద్ధ పెట్టి చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉండే విధంగా చూడాలని సమాజంలో అవగాహన పెంచాలని అన్నారు.అనంతరం మండల అభివృద్ధి అధికారి నర్సింలు మాట్లాడుతూ...యువతను మాదకద్రవ్యాల నుండి కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.గ్రామాల్లో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ సున్నం రాఘవేందర్.మండల విద్యాధికారి చెన్నయ్య. నాగసముందర్ గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్.రెవెన్యూ ఇన్స్పెక్టర్ దేవేందర్ రెడ్డి. గ్రామ పాలన అధికారి సమీర్. పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ కుమార్.తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి, బీరప్ప ఆలయాల ప్రాంగణంలో నూతన బోర్లు వేయించిన రాములు యాదవ్

**మర్పల్లి మార్చ్ 06 (జనంసాక్షి)** మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న వెంకటేశ్వర స్వామి గుట్ట, బీరప్ప ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు గూడెం రాములు యాదవ్ ముందడుగు వేశారు. శు క్రవారం ఆలయాల వద్ద భక్తులకు నీటి సౌకర్యం కల్పించే ఉద్దేశంతో బోర్లు వేయించే కార్యక్రమాన్ని నిర్వహించ గా రెండు బోర్లు లలో నీటి లభ్యత లభించింది.ఈ సందర్భంగా గూడెం రాములు యాదవ్ మాట్లాడుతూ.. దైవ సంకల్పంతో నే రెండు బోర్లు విజయవంతం అయ్యాన్నారు.గ్రామ దేవాలయాల అభివృద్ధి గ్రామ ప్రజల ఆధ్యాత్మిక భావాలను మరింత బలపరుస్తుందని తెలిపారు. ఆలయాలకు వచ్చే భక్తులకు తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు తన స్వంత నిధులతో బోర్లు వేయిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లోని దేవాలయాలు అభివృద్ధి చెందితే గ్రామానికి ప్రత్యేక గుర్తింపు వస్తుందని, భక్తులకు సౌకర్యాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వెంకటేశ్వర స్వామి గుట్ట మరియు బీరప్ప ఆలయాలను అభివృద్ధి చేసి భక్తులకు అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు అవసరమైన సహాయం అందించేందుకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని ఆయన తెలిపారు. భక్తులు, గ్రామస్థులు కలిసి ఆలయాల పరిరక్షణకు



సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ మందిరం చైర్మన్ శతేల్లి రంగారెడ్డి, నర్సింలు యాదవ్, వడ్ల వెంకటేశం, గోవర్ధన్ రెడ్డి, వీరేశం తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, భక్తులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.